www.netifocusnews.com
నేటి ఫోకస్ న్యూస్
అను నిత్యం...ప్రజా పక్షం...
తెలుగు డిజిటల్ దినపత్రిక
తెలంగాణ జిల్లాలు
గురువారం 13, నవంబర్ 2025 పేజీలు:4



# పాలకుర్తిలో హెచ్‌ఆర్‌జెఆర్ ట్రస్ట్ ఆధ్వర్యంలో

# ఉచిత కంటి వైద్య శిబిరం

## ప్రజారోగ్యం కోసం అంకితభావంతో సేవలు

## మానవతాధర్మానికి నిదర్శనంగా హనుమాండ్ల రాజేందర్‌రెడ్డి కుటుంబ సేవా ట్రస్ట్

పాలకుర్తి, (నేటి ఫోకస్‌న్యూస్ ప్రతినిధి/ఒరుగంటి సైదులు)-నవంబర్ 12:

**"ప్రజల జీవితాల్లో వెలుగు నింపడం మా కుటుంబ లక్ష్యం.**

కంటి వెలుగు అంటే జీవన వెలుగు. అది ప్రతి ఒక్కరికీ అందాలని మా ట్రస్ట్ కృషి చేస్తోందని టిపిసిసి ఉపాధ్యక్షురాలు హనుమండ్ల ఝాన్సీ రాజేందర్ రెడ్డి అన్నారు. పాలకుర్తి మండల కేంద్రంలోని బాషరత్ కార్యాలయ భవనంలో ఉచిత కంటి వైద్య శిబిరం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా పాలకుర్తి ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డి తో కలిసి ఝాన్సీ రెడ్డి హాజరై ప్రసంగించారు.. మా హనుమండ్ల కుటుంబం గత మూడు దశాబ్దాలుగా ప్రజా సేవా కార్యక్రమాలలో మిగతా 2లో..








# ప్రజా కవి అందెశ్రీ యాదిలో

# ఎస్పీ రావుల గిరిధర్





వనపర్తి ప్రతినిధి, (నేటి ఫోకస్ న్యూస్/జి.శ్రీనివాస యాదవ్ జగత్‌పల్లి):

**జయ జయహే తెలంగాణ గేయ రచయిత స్వర్గీయ అందెశ్రీ యాదిలో**

వనపర్తి జిల్లా ఎస్పీ రావుల గిరిధర్ ఉన్నారు. ఓ కవి మనస్సులోని ఆవేదన మరో కవే త్వరగా అర్థం చేసుకుంటాడు. ఓ కవిలోని ఆర్ద్రత మరో కవే గుర్తించగలడు. తెలంగాణ హక్కుల కోసం అనునిత్యం తపిస్తూ తెలంగాణ ప్రత్యేక రాష్ట్రంగా అవతరించే వరకు నిద్రాహారాలు మాని తన కలానికి పదును పెట్టి పదును పెట్టి కవితల వర్షం కురిపించిన అందెశ్రీ ఆకస్మిక మరణం అందరినీ తీవ్ర దిగ్భ్రాంతికి గురిచేసింది. సాహితీ ప్రపంచానికి ఇది తీరని లోటు. కవి హృదయం కలిగిన వనపర్తి జిల్లా పోలీసు సూపరింటెండెంట్ రావుల గిరిధర్ అందెశ్రీ మరణాన్ని జీర్ణించుకోలేకపోయారు. ఆయన యాదిలో తన మదిలోని మిగతా 2లో..




# అందెశ్రీ యాదిలో వనపర్తి ఎస్పీ రావుల గిరిధర్


(మొదటి పేజీ తరువాయి)

భావాలను ఇలా అందెశ్రీకి నివాళిగా అందించారు.

## దివికేగిన కవి!

ఏమాశించెను చూడు!
కవిరేడు!
జాడలేడు!
దివికేగెను నేడు!

అక్షరమాలలు కూర్చి
పల్లెపదాలను తీర్చి
పాటల మూటలు పేర్చి
ముక్కోటి మనసులు గెలిచి
దివికేగెను నేడు!



కవిరేడు!
ఏమాశించెను చూడు!
దివికేగెను నేడు!

తొలి జీవితమేమో బీడు
బతుక తాపీమేస్త్రీ నాడు
తలపుల చదువరి ఈడు
మహాకవిగా మారెను చూడు

కవిరేడు!
ఏమాశించెను చూడు!
దివికేగెను నేడు!

జనహృది గెలిచిన కవితై
రాజులు మెచ్చిన కవియై
తెలంగాణా అవతరణ గళమై
కవిగాయక కళాకారుల స్వనమై

కవిరేడు!
ఏమాశించెను చూడు!
దివికేగెను నేడు!
మహాకవిగా దివికేగెను చూడు!
అద్భుతకవి అందెశ్రీకి అశ్రునివాళి!

- గిరిధర్ రావుల (ఐపీఎస్)









# పాలకుర్తిలో ఎచ్ఆర్జెఆర్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఉచిత కంటి వైద్య శిబిరం

(మొదటి పేజీ తరువాయి)

పాల్గొంటూ వస్తోందని, మేము రాజకీయంగా ఉన్నా, మా సేవా మనసు మాత్రం ప్రజలతో ముడిపడి ఉంటుందన్నారు. ప్రతి సంవత్సరం మరిన్ని గ్రామాల్లో ఇలాంటి సేవా కార్యక్రమాలు కొనసాగిస్తామని ప్రజల ప్రేమ, విశ్వాసమే మా బలమూ, మా ప్రేరణని తెలిపారు. ఇప్పటివరకు చేపట్టిన రక్తదాన శిబిరాలు, విద్యార్థులకు విద్యావేతనాలు, అనాధా శ్రమాలకు సహాయాలు, వైద్య సహాయాలు, పేద కుటుంబాలకు ఆర్థిక సాయాలు వంటి అనేక సేవా కార్యక్రమాలను గుర్తుచేశారు. అనంతరం ఎమ్మెల్యే యశస్విని రెడ్డి మాట్లాడు తూ.. "ప్రజా సేవే నిజమైన ఆనందం. మా కుటుంబం ఎల్లప్పుడూ సేవా కార్యక్రమాల పట్ల అంకితభావంతో ఉంటుంది. ఆరోగ్య సేవలందించ డంలో ఎచ్ఆర్జెఆర్ ట్రస్ట్ ఎప్పుడూ ముందంజలో ఉంటుందన్నారు. ప్రజల ఆశీర్వాదమే మా శక్తి. భవిష్యత్తులో మరిన్ని గ్రామాల్లో ఇలాంటి వైద్య శిబిరాలు నిర్వహిస్తామని పేర్కొన్నారు.

## వేలాది మందికి ఉచిత సేవలు

ఈ శిబిరంలో ప్రతి ఒక్కరికీ ఉచిత కంటి పరీక్షలు, అవసరమైన మందులు, కంటి కళ్లద్దాలు అందించడం తో పాటు, మరింత చికిత్స అవసరమున్న వారికి ఉచిత శస్త్రచికిత్స సూచన అవకాశాలు కల్పించారు. వృద్ధులు, రైతులు, కూలీలు, ఆర్థికంగా వెనుకబడిన వర్గాలకు ఇది గొప్ప అవకాశంగా మారింది.

## ప్రజల కృతజ్ఞతాభావం

శిబిరానికి పెద్ద ఎత్తున హాజరైన ప్రజలు తమ సంతోషాన్ని వ్యక్తం చేశారు. వృద్ధులు మాట్లాడుతూ.. "మా దగ్గరికి ఇంత పెద్ద వైద్య సేవలు రావడం మా అదృష్టం. ఉచితంగా కంటి పరీక్షలు, మందులు ఇచ్చినందుకు ఎమ్మెల్యే యశస్విని రెడ్డి, ట్రస్ట్ అధ్యక్షుడు ఝాన్సి రాజేందర్ రెడ్డిలకు మనస్ఫూర్తిగా ధన్యవాదాలు. ఇలాంటి కార్యక్రమాలు తరచుగా జరగాలని కోరుకుంటున్నాం," అని పేర్కొన్నారు.

## సేవా కార్యక్రమాలతో ప్రజల్లో విశ్వాసం

సమాజంలో మానవతా విలువలను నిలబెట్టే దిశగా పనిచేస్తున్న హనుమండ్ల రాజేందర్ రెడ్డి కుటుంబ సేవా ట్రస్ట్ (ఎచ్ఆర్జెఆర్) ప్రతి ఏడాది పలు సేవా కార్యక్రమాలను నిర్వహిస్తోంది. వైద్య శిబిరాలు, విద్యార్థుల ప్రోత్సాహకాలు, పేద కుటుంబాల వివాహ సహాయాలు, పేద రోగులకు ఆర్థిక సహాయాలు వంటి అనేక సేవా కార్యక్రమాలతో ఈ ట్రస్ట్ ప్రజల్లో విశ్వాసాన్ని సంపాదించింది.





# సేవాలాల్ మహారాజ్ గుడి నిర్మాణ పనులు ప్రారంభించాలి

### సేవాలాల్ విద్యార్థి సేన జిల్లా అధ్యక్షులు

### లావుడ్య అనిల్ చౌహాన్

**నవంబర్ 13 నేటి ఫోకస్, పాలకుర్తి**

ఈరోజు పాలకుర్తి మండల కేంద్రంలో ప్రభుత్వ జూనియర్ కళాశాలలో సేవలాల్ విద్యార్థి సేన ఆధ్వర్యంలో ముఖ్య కార్యకర్తల సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా సేవలాల్ విద్యార్థి సేన జిల్లా అధ్యక్షులు లావుడ్య అనిల్ చౌహాన్ పాల్గొని మాట్లాడుతూ.... గిరిజనుల ఆరాధ్య దైవం అయినటువంటి శ్రీ శ్రీ శ్రీ సద్గురు సేవలాల్ మహారాజ్ జయంతి ఉత్సవాలను ప్రతి సంవత్సరం ఎంతో సంతోషంగా జరుపుకుంటున్న పాలకుర్తి నియోజకవర్గం లోని ఆరు మండలాల క్రింద 40వేల గిరిజనులను ఈ సంవత్సరం నిరాశపరిచే స్థితిలో ఈ రాష్ట్ర ప్రభుత్వం వ్యవహరిస్తుందని సేవాలాల్ విద్యార్థి సేన జిల్లా అధ్యక్షులు లావుడియా అనిల్ చౌహాన్ డిమాండ్ చేసారు గత ప్రభుత్వంలో సేవలాల్ మహారాజ్ గుడి నిర్మాణం కోసం స్థలాన్ని కేటాయించి శంకుస్థాపన చేయడం జరిగిందని శంకుస్థాపన చేసిన స్థలంలో స్థూపాన్ని ఏర్పాటు చేసి అలాగే నిలిపివేయడం



జరిగిందని అయినప్పటికీ ఈ రాష్ట్ర ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉంటే గిరిజనులపై ఏ మాత్రం గౌరవం ఉంటే రాబోయే సేవలాల్ జయంతి ఉత్సవాల సందర్భంగా గిరిజనులకు అందుబాటులో ఉండే విధంగా సేవాలాల్ మహారాజ్ గుడినీ పూర్తిగా నిర్మించి ఆ మహారాజు యొక్క మందిరంలో పూజలు చేసి జయంతి ఉత్సవాలను ఏర్పాటు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేసారు. అలాగే గిరిజన భవనాని కూడా అసంపూర్తిగా నిలిపివేయడం జరిగిందని గిరిజన భవనాన్ని కూడా త్వరలోనే పనులను ప్రారంభించి గిరిజనులకు అందుబాటులో ఉండే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు .నియోజవర్గం కేంద్రంలోని పలు రాజకీయ పార్టీలలో ఉన్న గిరిజన నాయకులు కూడా ఈ విషయంపై చర్యలు తీసుకొని వెంటనే పనులు ప్రారంభించే విధంగా అధికారులను అందుబాటులో ఉండే విధంగా చర్యలు తీసుకోవాలని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సేవాలాల్ విద్యార్థి సేన మండల నాయకులు దినేష్ వెంకటేష్ ప్రసాద్ పూజ సంధ్య మౌనిక తదితరులు పాల్గొన్నారు.ఖ



## సదరం సమ్మేళన కార్యక్రమంను విజయవంతం చేయాలి

### మిర్యాలగూడ యాదవ కుల సంఘ నాయకులు

**మిర్యాలగూడ నవంబర్ 12(ఫోకస్ న్యూస్)**

ఈ నెల 17న నల్గొండ జిల్లా కేంద్రంలో గల స్థానిక నాగార్జున కళాశాలలో జరగనున్న యాదవ సదరం సమ్మేళనం కార్యక్రమంను విజయవంతం చేయాలని సమ్మేళనం నిర్వహకులు యాదవ బలగం జిల్లా అధ్యక్షులు మేకల యాదన్న యాదవ్ మరియు కార్యనిర్వాహకులు దొంగరి శివ కుమార్ యాదవ్ లు కోరారు. బుధవారం మిర్యాలగూడ లోని స్థానిక బీసీ భవన్ లో సదరం సమ్మేళనం వాల్ పోస్టర్లు ఆవిష్కరించిన అనంతరం వారు మాట్లాడారు.యాదవ సంస్కృతి సంప్రదాయాలు వివరించేందుకు నిర్వహిస్తున్న కార్యక్రమానికి జిల్లా వ్యాప్తంగా పెద్ద సంఖ్యలో యాదవ సోదరులు పాల్గొనాలని పిలుపునిచ్చారు.కార్యక్రమంలో చేగొండి మురళి యాదవ్,దాసరాజు జయరాజు,చింతలచెరువు లింగయ్య యాదవ్,బంజారా ఉద్యోగుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు మాలోత్ దశరథ నాయక్,డాక్టర్ రాజు సామాజికవేత్త,చిర్ర మల్లయ్య , జవాజి సత్యనారాయణ,ఉమ్మడి జిల్లా అధ్యక్షులు చిరంజీవి, ఊరీబండి శీను యాదవ్,చిమట శ్రీనివాస్ యాదవ్,కొండా రాంబాబు,పట్టణ అధ్యక్షులు క్రాంతి,దారం మల్లేష్,బిక్షం, లింగరాజు పాల్గొన్నారు.



## బాధిత కుటుంబాన్ని పరామర్శించిన టీపీసీసీ వైస్ ప్రెసిడెంట్ ఝాన్సి రెడ్డి

**పెద్దవంగర నేటి ఫోకస్ న్యూస్ ప్రతినిధి ఓరుగంటి సైదులు నవంబర్ 12**

మండలం లోని ఉప్పరగూడెం గ్రామానికి చెందిన మాజీ ఎంపీటీసీ, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు వేముల వెంకన్న ఇటీవల మృతిచెందిన సందర్భంగా, టీపీసీసీ వైస్ ప్రెసిడెంట్ ఝాన్సి రెడ్డి వారి నివాసానికి వెళ్లి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ సందర్భంగా ఆమె, వెంకన్న చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఆమె మాట్లాడుతూ వెంకన్న పార్టీకి చేసిన సేవలను స్మరించుకుని, ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థించారు. కుటుంబ సభ్యులకు ధైర్యం నింపుతూ, పార్టీ తరఫున పూర్తి మద్దతు ఉంటుందని భరోసా ఇచ్చారు..

## డిసిఆర్బి డిఎస్పి గా బాధ్యతలు చేపట్టిన బాలాజీ నాయక్

### -ఎస్పీ రావుల గిరిధర్ ను మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్చం అందజేసిన బాలాజీ నాయక్.

### -డీజీపీ కార్యాలయానికి బదిలీపై వెళ్లిన డిసిఆర్బి డిఎస్పి ఉమామహేశ్వర రావు.





**వనపర్తి ప్రతినిధి నేటి ఫోకస్ న్యూస్:**

డిస్ట్రిక్ట్ క్రైమ్ రికార్డ్స్ బ్యూరో బ్యూరో (డిసిఆర్బి) నూతన డిఎస్పీగా బాలాజీ నాయక్ బుధవారం బాధ్యతలు చేపట్టారు. ఈ మేరకు జిల్లా ఎస్పీ రావుల గిరిధర్ ను మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్చం అందజేసి విధుల్లో చేరారు. గతంలో రంగారెడ్డి జిల్లా రాజేంద్రనగర్ ట్రాఫిక్ ఏసీపీగా విధులు నిర్వహించిన బాలాజీ నాయక్ వనపర్తికి బదిలీ కాగా అదే స్థానంలో ఉన్న డిసిఆర్బి డిఎస్పి ఉమామహేశ్వర రావు డీజీపీ కార్యాలయానికి బదిలీపై వెళ్లారు. ఈ సందర్భంగా ఎస్పీ రావుల గిరిధర్ మాట్లాడుతూ పోలీసు వృత్తి అనేది సేవా ధర్మం ప్రజల సమస్యలను శ్రద్ధగా విని సానుభూతితో పరిష్కరించడమే నిజమైన పోలీసు ధర్మమని చెప్పారు. విధుల్లో నీతి నిజాయితీ క్రమశిక్షణ సమయపాలనతో వ్యవహరిస్తే ప్రజల గుండెల్లో శాశ్వత స్థానం సంపాదించవచ్చని తెలిపారు. మీరు పని చేసే ప్రతిరోజు ఒక ప్రేరణగా ఉండాలని ప్రజల నోట ఒక మంచి మాట వినిపించాలని కోరారు. అనంతరం బాలాజీ నాయక్ కు స్వాగత శుభాభినందనలు తెలిపారు.

## కురుమూర్తి రాయుడిని దర్శించుకున్న స్పీకర్, మంత్రి, ఎమ్మెల్యేలు

**వనపర్తి ప్రతినిధి నేటి ఫోకస్ న్యూస్:**



తెలంగాణ పేదల తిరుపతిగా విలసిల్లుతున్న కురుమూర్తి రాయుడిని బుధవారం సాయంత్రం (వెంకటేశ్వర స్వామి) శాసనసభ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్, మంత్రి వాకిటి శ్రీహరి, ఎమ్మెల్యేలు మధుసూదన్ రెడ్డి (జిఎంఆర్) మేఘారెడ్డి, ఎన్నం శ్రీనివాసరెడ్డిలు దర్శించుకున్నారు. కురుమూర్తి స్వామి బ్రహ్మోత్సవాలు ఇటీవల ఘనంగా ముగిసాయి. ఈ బ్రహ్మోత్సవాలలో భాగంగా వారు స్వామివారి దర్శనానికి ప్రత్యేకంగా వచ్చి ప్రత్యేక పూజలు చేశారు. అర్చకులు వారికి పూర్ణకుంభ స్వాగతం పలికి ప్రత్యేక అర్చనలు చేసి వేద ఆశీర్వచనం చేశారు. ఈ సందర్భంగా స్పీకర్ ప్రసాద్ కుమార్ మాట్లాడుతూ కురుమూర్తి స్వామి ఆలయాన్ని మరింత వేసేందుకు తన వంతు కృషి చేయనున్నట్లు ఆయన తెలిపారు.

## మహిళలు ఆర్థిక అభివృద్ధి సాధించాలి

### మండల మహిళా సమైక్య ఆధ్వర్యంలో ఎంపీడీఓ వంశీధర్ కు సన్మానం

**మాద్గులపల్లి నవంబర్ 12(ఫోకస్ న్యూస్)**



మహిళలు అన్ని రంగాలలో ముందుండి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అందిస్తున్న సహకారంతో ఆర్థిక అభివృద్ధి సాధించాలని నాగోల్ పల్లి ఎంపీడీఓ వంశీధర్ అన్నారు. బుధవారం మండల కేంద్రంలోని మహిళా సమైక్య కార్యాలయంలో నిర్వహించిన వివోఏ లా సమావేశంలో ఆయన పాల్గొన్నారు. మండల మహిళా సమైక్య ఆధ్వర్యంలో నూతన మండల ప్రజాపరిషత్ అభివృద్ధి అధికారిగా బాధ్యతలు చేపట్టిన వంశీధర్ను శాలువా కప్పి ఘనంగా సన్మానించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ మహిళలను మహారాణులను చేయాలని సంకల్పంతో ప్రజా ప్రభుత్వం అధిక ప్రాధాన్యత కల్పించి బ్యాంకుల సహకారంతో స్వయం ఉపాధి పథకాలు ప్రారంభించేందుకు ఆర్థిక సహాయం అందిస్తుందన్నారు. ప్రభుత్వం అందిస్తున్న ఆసరాను అందుకొని మహిళలు తమ వృత్తి నైపుణ్యాన్ని పెంపొందించుకొని ఆర్థికంగా అభివృద్ధి సాధించాలని ఆకాంక్షించారు. భారతీయ స్టేట్ బ్యాంక్ వేములపల్లి బ్రాంచ్ మేనేజర్ రమేష్ మాట్లాడుతూ మహిళా సంఘాలు బ్యాంకుల ద్వారా పొందిన రుణాలను సకాలంలో చెల్లించి ఇతర సంఘాలకు రుణాలను అందించేందుకు సహకరించాలన్నారు. బ్యాంకుల ద్వారా రుణాలు పొందిన మహిళా సంఘాలు ఆర్థికంగా అభివృద్ధి చెందాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో ఏపిఎం మధుసూదన్, మండల మహిళా సమైక్య అధ్యక్షురాలు కొండ సావిత్రమ్మ, కార్యదర్శి మారేపల్లి లక్ష్మీరెడ్డి, కోశాధికారి పుల్లెంల యాదమ్మ, సీసీలు రమణ, ప్రసాద్, సైదులు, లతో పాటు మండల పరిధిలోని ఏవోలు తదితరులు పాల్గొన్నారు.




## ప్రభుత్వ బాలుర జూనియర్ కళాశాలకు నూతన భవనాన్ని నిర్మించాలి

**ఎస్ఎఫ్ఐ కార్యదర్శి భాషిపాక పవన్**

మహబూబాద్ నేటి ఫోకస్ న్యూస్ ప్రతినిధి ఓరుగంటి సైదులు నవంబర్ 12

జిల్లా కేంద్రంలోని శిథిలావస్థకు చేరిన ప్రభుత్వ బాలుర కళాశాలకు నూతన భవనాన్ని నిర్మించాలని ఎస్ఎఫ్ఐ పట్టణ కార్యదర్శి భాషిపాక పవన్ డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ఎస్ఎఫ్ఐ సంఘం గత కొన్ని సంవత్సరాల నుండి ప్రభుత్వ జూనియర్ బాలుర కళాశాలకు నూతన భవనాన్ని నిర్మించాలని డిమాండ్ చేస్తున్న స్థానిక ఎమ్మెల్యే, జిల్లా అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని మండిపడ్డారు. గత కొన్ని సంవత్సరాల నుండి వెళ్లి ప్రభుత్వ బాలుర జూనియర్ కళాశాల శిథిలావస్థకు చేరి విద్యార్థులు చదువుకోవడానికి ఇబ్బందిగా మారిందని వాపోయారు. జిల్లా నియోజకవర్గానికి ఎంతమంది ఎమ్మెల్యేలు మారిన ప్రభుత్వ బాలుర జూనియర్ కళాశాల గురించి పట్టించుకునే నాధుడే లేదని అన్నారు. కావున ఇప్పటికైనా స్థానిక ఎమ్మెల్యే మురళి నాయక్ జిల్లా కలెక్టర్ స్పందించి ప్రభుత్వ బాలురు జూనియర్ కళాశాలకు నూతన భవన నిర్మించాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ పట్టణ ఉపాధ్యక్షులు తాజ్ నవీన్ పట్టణ కమిటీ సభ్యులు లక్ష్మణ్ జస్వంత్ వరుణ్ సన్నీ తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు టీషర్ట్స్ , పరీక్ష లిసామాగ్రి , టై, బెల్ట్

**దంతాలపల్లి MEO ఎమ్.శ్రీదేవి చేతుల మీదుగా పంపిణీ**

దంతాలపల్లి, మహబూబాబాద్ (నేటి ఫోకస్ న్యూస్) నవంబర్ 12:



దంతాలపల్లి మండలలోని పలు పాఠశాలలను మండల విద్యాశాఖ అధికారి శ్ ఎమ్. శ్రీదేవి సందర్శించడం జరిగింది. ఉపాధ్యాయులకు విద్యార్థుల్లో అభ్యసన సామర్థ్యాలు పెంపొందించుటకు సలహాలు, సూచనలు ఇవ్వడం జరిగింది. ఈ సందర్భనలో భాగంగా దాట్ల ప్రాథమిక పాఠశాలలో చింతల మానస సురేష్ గారి ఆర్థిక సహకారంతో మండల విద్యాశాఖ అధికారి ఎం శ్రీదేవి చేతుల మీదుగా విద్యార్థులకు టీ షర్ట్స్, పరీక్ష సామాగ్రి, టై ,బెల్ట్ అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎంఈఓ శ్రీదేవి మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో చదివే విద్యార్థుల కోసం దాతలు ముందుకు వచ్చి ప్రభుత్వ పాఠశాలల బలోపేతానికి కృషి చేయాలన్నారు. విద్యార్థులు బాగా చదువుకుని తల్లిదండ్రులకు, ఉపాధ్యాయు లకు మంచి పేరు తీసుకురావాలన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్ ఎస్ కే పాషా మాట్లాడు తూ.. మా పాఠశాలలో పనిచేసే ఉపాధ్యాయులు చింతల సురేష్ విద్యార్థులకు టీ షర్ట్స్, పరీక్ష సామాగ్రి, టై,బెల్ట్ అవసరమైన సామాగ్రిని పంపిణీ చేయడం అభినందనీయమని అన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు రవీందర్, అనిత, కవిత, ఆపర్ణ రామచంద్రు , తల్లిదండ్రులు ఉమా , వెంకటమ్మ పాల్గొన్నారు.

# మొక్కజొన్న పంట కొనుగోళ్ల ప్రక్రియ సజావుగా నిర్వహించాలి

**-చిన్నంబావి మండలంలో మొక్కజొన్న కొనుగోలు కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేసిన కలెక్టర్.**

**-రైతుల పంటల పొలాలను సందర్శించిన కలెక్టర్ ఆదర్శ్ సురభి.**

**-అయ్యవారిపల్లి లో మరో కొనుగోలు కేంద్రం ఏర్పాటు చేయాలని కలెక్టర్ కు మొరపెట్టుకున్న రైతులు.**

**-మార్క్ఫెడ్ అధికారులతో మాట్లాడి కేంద్రం ఏర్పాటుకు కృషి చేస్తానని హామీ ఇచ్చిన కలెక్టర్.**



వనపర్తి ప్రతినిధి నేటి ఫోకస్ న్యూస్:

చిన్నంబావి మండలంలో మార్క్ఫెడ్ ద్వారా ఏర్పాటుచేసిన మొక్కజొన్న పంట కొనుగోళ్ల ప్రక్రియ సజావుగా నిర్వహించాలని కలెక్టర్ ఆదర్శ్ సురభి అధికారులను ఆదేశించారు. బుధవారం చిన్నంబావి మండల కేంద్రంలో మార్క్ఫెడ్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన మొక్కజొన్న పంట కొనుగోలు కేంద్రాన్ని ఆయన ఆకస్మికంగా సందర్శించారు. మండలంలో ఎన్ని ఎకరాలలో మొక్కజొన్న పంట సాగు చేశారని వ్యవసాయ అధికారులను ఆరా తీయగా 9500 ఎకరాలలో సాగు చేసినట్లు వారు బదులిచ్చారు. అనంతరం ఓ రైతు తెచ్చిన మొక్కజొన్న పంట దాన్యంలో తేమను స్వయంగా ఆయన తనిఖీ చేశారు.

ఆ తర్వాత రైతుల పంట పొలాలను సందర్శించి కొనుగోలు కేంద్రాల్లో కనీస మద్దతు ధర లభిస్తుందని రైతులకు హామీ ఇచ్చారు. చిన్నంబావి మండల కేంద్రం దూర గ్రామాలకు చాలా దూరం అవుతుందని అయ్యవారిపల్లి లో మరో కొనుగోలు కేంద్రం ఏర్పాటు చేస్తే రైతులకు అన్ని విధాల సౌకర్యంగా ఉంటుందని రైతులు కలెక్టర్ దృష్టికి తెచ్చారు. దీంతో కలెక్టర్ స్పందిస్తూ మార్క్ఫెడ్ అధికారులతో చర్చించి సాధ్యమైనంత వరకు అయ్యవారిపల్లి లో కొనుగోలు కేంద్రం ఏర్పాటు చేసేలా కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఆ తర్వాత వెలగొండ మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలను ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు.

ఆర్టిఫిషల్ ఇంటలిజెన్స్ ద్వారా బోధన చేసేందుకు తరగతి గదుల్లో సరిపడు కంప్యూటర్లతో పాటు అంతరాయం లేని ఇంటర్నెట్ సౌకర్యం కల్పించాలని ఆదేశించారు. చిన్నమారూర్ గ్రామానికి చెందిన పదిమంది రైతులు రెవెన్యూ రికార్డుల్లో తమ భూమి ఎక్కలేదని భూభారతి రెవెన్యూ సదస్సులో ఆర్జీ పెట్టుకున్నట్లు కలెక్టర్ దృష్టికి తెచ్చారు.

ఆర్థిదారుల సమస్యలపై రికార్డులను పరిశీలించి వెంటనే చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో ఆర్డిఓ సుబ్రహ్మణ్యం తహసిల్దార్ శ్రీనివాస్ స్థానిక నాయకులు కళ్యాణ్ రావు తదితరులు పాల్గొన్నారు.

# డబుల్ ఇండ్లు పంపిణీ అయ్యేవరకు పోరాటం ఆగదు

**సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు గునిగంటి రాజయ్య**

తొర్రూరు నేటి ఫోకస్ న్యూస్ ప్రతినిధి ఓరుగంటి సైదులు నవంబర్ 12.



డివిజన్లోని లో నిర్మాణం పూర్తయిన డబల్ బెడ్ రూమ్ ఇండ్లను పంచాలని ఈనెల 14వ తేదీ నుండి తొర్రూర్ పట్టణ కేంద్రంలో జరిగే సామూహిక రిలే నిరాహార దీక్షలను జయప్రదం చేయాలని సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు గుణగంటి రాజయ్య పిలుపునిచ్చారు. బుధవారం పట్టణ కేంద్రంలోని గోపాలగిరి రోడ్డులోని డబల్ బెడ్ రూమ్ ల దగ్గర జరిగే నిరసన కార్యక్రమానికి రాజయ్య ముఖ్యఅతిథిగా హాజరు కావడం జరిగింది. సిపిఎం పార్టీ మండల కార్యదర్శి ఎండీ యాకూబ్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న రాజయ్య మాట్లాడుతూ పట్టణంలోని కేంద్రంలో డబల్ బెడ్ రూమ్ ఇండ్లను పంపిణీ చేయాలని గత 7 నెలలుగా పోరాటాలు చేస్తున్న కూడా, ప్రభుత్వం కానీ, అధికారులు గానీ స్పందించకుండా ఉండడం చాలా విడ్డూరంగా ఉందని అన్నారు. డబల్ బెడ్ రూమ్ ఇండ్లు నిర్మాణం పూర్తి అయి 4 సంవత్సరాలు పూర్తి అవుతున్నప్పటికీ కూడా ఇండ్లు పంపిణీ చేయడం లేదని వారు ఆవేదన వ్యక్తం చేశారు. పేదలకు ఇండ్లు పంపిణీ చేయాలని దశలవారీగా అనేక రూపాల్లో పోరాటాలు చేసినప్పటికీ కూడా స్పందన కరువైందని అన్నారు. అధికారులు గాని ఎమ్మెల్యే గాని స్పందిస్తూ ఇండ్లు పంపిణీ చేస్తారు అని ఇన్ని రోజులు ఎదురుచూశారు. ఎక్కడ స్పందన రాకపోవడంతో తొర్రూర్ లో ఉన్నటువంటి లబ్ధిదారులందరినీ కలుపుకొని సిపిఎం పార్టీ తోరూర్ మండల కమిటీ ఆధ్వర్యంలో సామూహిక రిలే నిరాహార దీక్షలు నవంబర్ 14వ తేదీ శుక్రవారం రోజు నుండి తొర్రూర్ లోని ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్ అమరవీరుల స్థూపం దగ్గర నిర్వహిస్తున్నాం. ఈ రిలే నిరాహార దీక్షలకు సంఘీభావంగా అన్ని రాజకీయ పార్టీలు ప్రజా సంఘాలు సామాజిక సంఘాలు వ్యాపార వర్గాలు మేధావులు అందరు కూడా సంఘీభావం తెలిపి ఈ పేదల సమస్యను ప్రభుత్వానికి గుర్తుకు వచ్చేలా ఈ దీక్షలు సహకరించాలని వారు ఈ సందర్భంగా పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ జిల్లా కమిటీ సభ్యులు బొల్లం అశోక్, మండల కమిటీ సభ్యులు డోనుక దర్గయ్య, పట్టణ కార్యదర్శి కొమ్మనబోయిన యాకయ్య, ఎస్ఎఫ్ఐ జిల్లా కమిటీ సభ్యులు ఎండి అమీర్, సీపీఎం పార్టీ సభ్యులు కొమ్మనబోయిన పుష్ప, డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల పోరాట కమిటీ లీడర్లు శోభ, అరుణ, వరలక్ష్మి, అమీనా, షామీనా, శ్రీరంగం రాధా రామకృష్ణ, భవాని, రేణుక, మంజుల, గడ్డల స్వరూప సాయిలు, నరేష్ ,కృష్ణ, ధర్మయ్య , మురళి, శోభ , భాగ్య, లక్ష్మి , మమతా, రమ, గౌసియా, ఐలమ్మ తదితరులు పాల్గొన్నారు.